# హరిశరణాగతి యాతుమది

హరిశరణాగతి యాతుమది సరుస నిదియవో సతమయ్యెడిది || పల్లవి ||

దినదిన రుచులివి దేహమువి చెనకేటి కోరిక చిత్తముది

యెనసేటి కాంతలు యింద్రియంబులవి పనివి యాత్మకివి పనిలేదయ్యా || హరి ||

పదరేటి కోపము పాపముది అదన గాలములు అనాదివి

నిదుర తమోగుణ నిలయముది యెదుట నాత్మకివి యెరవెరవయ్యా || హరి ||

కాయపు జననము కర్మముది మాయ లంపటము మమతలది

యేయెడ శ్రీవేంకటేశు డితని కృప పాయని యాత్మకు బ్రమాణమయ్యా || హరి ||



Contributed By: Somayajulu Sistla

www.telugulyrics.org